# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 257 | పేజీలు: 4 | వెల: రూ.4/- | గురువారం 14 మే 2026 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


# తెలంగాణలో ఉబెర్ భారీ విస్తరణ

## సీఎం రేవంత్‌తో సీఈవో భేటీలో కీలక చర్చలు

**సీఎం రేవంత్ రెడ్డితో ఉబెర్ సీఈవో దారా ఖోస్రోషాహి భేటీ**

**హైదరాబాద్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ విస్తరణకు ఉబెర్ నిర్ణయం**


**పార్కింగ్ రంగంలోకి రావాలని ఉబెర్‌కు సీఎం రేవంత్ సూచన**

**భారత్ ఫ్యూచర్ సిటీలో కార్పొరేట్ ఆఫీస్ ఏర్పాటుపై ఉబెర్ ఆసక్తి**



**హైదరాబాద్, మే 13 (నమస్తే ఉదయం)**

ప్రముఖ క్యాబ్ సేవల సంస్థ ఉబెర్ తెలంగాణలో తమ కార్యకలాపాలను భారీగా విస్తరించేందుకు ప్రణాళికలు రచిస్తోంది. ఈ మేరకు ఉబెర్ సీఈవో దారా ఖోస్రోషాహి నేతృత్వంలోని ప్రతినిధి బృందం బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమైంది. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ఉన్న సీఎం నివాసంలో జరిగిన ఈ భేటీలో రాష్ట్రంలో కంపెనీ విస్తరణ, నగరాల్లో పార్కింగ్ సమస్యలు, రాబోయే భారత్ ఫ్యూచర్ సిటీలో అవకాశాలపై కీలక చర్చలు జరిపారు. హైదరాబాద్‌లో తమ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ)ను విస్తరిస్తున్నట్లు ఈ సందర్భంగా సీఎంకు దారా ఖోస్రోషాహి తెలిపారు. అమెరికా వెలుపల ఏర్పాటు చేసిన మొట్టమొదటి సీఓఈ ఇదేనని, ప్రస్తుతం ఇక్కడ 600 మంది ఇంజనీర్లు పనిచేస్తున్నారని, భవిష్యత్తులో దీనిని మరింతగా పెంచనున్నామని వివరించారు. ఈ సందర్భంగా నగరాల్లో, ముఖ్యంగా మెట్రో స్టేషన్ల వద్ద ఎదురవుతున్న పార్కింగ్ ఇబ్బందులను సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తావించారు. ఈవీ ఛార్జింగ్ స్టేషన్లతో కూడిన మల్టీ-లెవల్ పార్కింగ్ సౌకర్యాలను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని ఉబెర్‌కు సూచించారు. పట్టణ రద్దీని తగ్గించేందుకు పార్కింగ్ నిర్వహణ రంగంలోకి ప్రవేశించే అవకాశాలపై అధ్యయనం చేయాలని కోరారు. సీఎం ప్రతిపాదనపై ఉబెర్ ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. దీనిపై సమగ్రంగా అధ్యయనం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న 30,000 ఎకరాల భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టు గురించి సీఎం వారికి వివరించారు. ప్రపంచంలోని ప్రముఖ కంపెనీలను ఆకర్షించడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్టును రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టుపై ఆసక్తి చూపిన దారా ఖోస్రోషాహి, అక్కడ తమ కార్పొరేట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, తమ భవిష్యత్ విస్తరణకు ప్రభుత్వ సహకారం కావాలని కోరారు. ఈ సమావేశంలో ఉబెర్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ మధు కన్నన్, ఉబెర్ ఇండియా ప్రెసిడెంట్ ప్రభ్‌జీత్ సింగ్, సీటీఓ ప్రవీణ్ నిప్పల్లి నాగ, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వారం రోజుల భారత పర్యటనలో భాగంగా ఖోస్రోషాహి పలువురు కేంద్ర, రాష్ట్ర నాయకులతో మొబిలిటీ, టెక్నాలజీ, పెట్టుబడులపై చర్చిస్తున్నారు. కాగా, పార్కింగ్ ప్రాజెక్టులు, కొత్త కార్పొరేట్ ఆఫీస్ ఏర్పాటుకు సంబంధించి నిర్దిష్ట కాలపరిమితులను ప్రకటించనప్పటికీ, తెలంగాణలో పరస్పర సహకారంతో ముందుకు సాగాలని ఇరు పక్షాలు అంగీకరించాయి.



# భారీగా తగ్గిన ప్రధాని కాన్వాయి

**ఇంధన పొదుపుకోసం రెండు కార్లతో మోడీ పయనం**

**ఢిల్లీవీధుల్లో కనిపించిన దృశ్యాలు**

**న్యూఢిల్లీ, మే 13 (నమస్తే ఉదయం)**

ప్రధాని మోదీ చెప్పినట్లుగానే తన భద్రతా కాన్వాయ్ కి సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నారు. తన భద్రతా కాన్వాయ్ లో వాహనాల సంఖ్యను భారీగా తగ్గించారు. ఇంధనం పొదుపుకోసం తన కాన్వాయ్ లో 50 శాతం వాహనాలను తగ్గించాలని ఆదేశించిన కొద్దిగంటల్లో అమలు చేసారు. కేవలం రెండు కార్ల కాన్వాయ్ తో ప్రయాణం చేస్తున్నారు. ప్రధాని మోదీ కాన్వాయ్‌లో కేవలం రెండు వాహనాలు మాత్రమే కనిపించడం చర్చనీయాంశమైంది.ఢిల్లీ వీధుల్లో ప్రధాని మోదీ కాన్వాయ్ దృష్యాలు కనిపించాయి. వీటికి సంబంధించిన వీడియో వైరల్ అవుతోంది. ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం కారణంగా సంక్షోభ పరిస్థితులు ఉన్నాయని.. ఏడాది పాటు పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని తగ్గించాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ఇంధన వినియోగాన్ని తగ్గించడం లక్ష్యంగా.. తన కాన్వాయ్‌లోని వాహనాల సంఖ్యను 50 శాతం తగ్గించాలని ప్రధాని మోదీ ఆదేశించారు. ప్రధానికి భద్రతగా ఉండే స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్ లోని కాన్వాయ్‌లో ఎలక్ట్రిక్ వాహనాల సంఖ్యను పెంచాలని ప్రధాన మంత్రి సూచించారు. ఇందు కోసం కొత్త వాహనాలను కొనొద్దని ఆయన స్పష్టం చేశారు. ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, రాజస్థాన్ సీఎం భజన్ లాల్ శర్మ, ఎంపీ సీఎం మోహన్ యాదవ్‌లతో సహా ఇతర ..మిగతా 2లో

### ఖమ్మం, వరంగల్, కరీంనగర్‌లకు

# ఓఆర్ఆర్‌లు

**సీఎం రేవంత్‌రెడ్డి**



**హైదరాబాద్, మే 13 (నమస్తే ఉదయం)**

ఖమ్మం, వరంగల్, కరీంనగర్ కార్పొరేషన్లకు ఓఆర్ఆర్‌లు వేయాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాబోయే విమానాశ్రయాలను దృష్టిలో పెట్టుకొని రోడ్లు నిర్మించాలన్నారు. మెగా గ్రోత్ కారిడార్‌పై నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. "అవసరమైన ఎస్టీపీలు రూపొందించాలి. అండర్ డ్రైనేజీల నిర్మాణానికి సాంకేతికత వినియోగించుకోవాలి. ఖర్చు తగ్గించేందుకు ఎలక్ట్రిక్ వాహనాలు ప్రవేశపెట్టాలి. ప్రతిచోట పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తయ్యేలా చూడాలి. పట్టణాల ..మిగతా 2లో

# విశ్వాస పరీక్షలో నెగ్గిన విజయ్

**తమిళనాడు అసెంబ్లీలో 144 మంది మద్దతు**

**విశ్వాస పరీక్షను బహిష్కరించిన డిఎంకె**

**అనాడిఎంకె చీలిక వర్గం టివికెకు అనుకూల ఓటు**

**ప్రజల విశ్వాసాన్ని కాపాడుకుంటామన్న సిఎం విజయ్**



**చెన్నై, వేం13, (నమస్తే ఉదయం)**

తమిళనాడు అసెంబ్లీలో సీఎం విజయ్ తన బలాన్ని నిరూపించుకున్నారు. బుధవారం జరిగిన బలపరీక్షలో 144 మంది ఎమ్మెల్యేలు అధికార టీవీకే పార్టీకి అనుకూలంగా ఓటు వేశారు. మరో 22 మంది వ్యతిరేకంగా ఓటు వేశారు. ఐదుగురు ఎమ్మెల్యేలు తటస్థంగా ఉన్నారు. ఈ సందర్భంగా మూజువాణి ఓటుకు బదులుగా స్పీకర్ సభలో ఒక్కో సభ్యుడి మద్దతు గురించి అడిగి తెలుసుకుని వారి ఓటును నమోదు చేసుకున్నారు. కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలు, వీసీకే, ఐయూఎమ్ఎల్ పార్టీల ఎమ్మెల్యేలు టీవీకేకు అనుకూలంగా ..మిగతా 2లో

### 15న ఆధారాలతో

# విచారణకు వస్తా

**పోలీసులకు బండి భగీరథ్ లేఖ**

**హైదరాబాద్, మే 13 (నమస్తే ఉదయం)**

పేట్ బషీరాబాద్ పోలీసులకు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ ఓ లేఖ పంపించారు. బుధవారం మధ్యాహ్నం పోలీసుల ఎదుట హాజరు కావాల్సి ఉన్నప్పటికీ, వ్యక్తిగత కారణాల నేపథ్యంలో మే 15వ తేదీన విచారణకు హాజరవుతానని తన లేఖలో పేర్కొన్నారు. ఈ మేరకు సిట్ అధికారులకు ఈమెయిల్‌తో పాటు అధికారిక లేఖను కూడా బండి భగీరథ పంపించారు. ఈ కేసులో విచారణకు హాజరయ్యే సమయంలో కీలక ఆధారాలు, సాక్ష్యాలతో వస్తానని ఆయన స్పష్టం చేశారు. అలాగే సిట్ అధికారుల



# పుదుచ్చేరి సిఎంగా రంగస్వామి ప్రమాణం

**వరుసగా ఐదోసారి సిఎంగా బాధ్యతలు**

**ప్రమాణ కార్యక్రమానికి నితిన్ నబీన్ హాజర్**

**ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని**



**పుదుచ్చేరి, వేం13, (నమస్తే ఉదయం)**

కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరి ముఖ్యమంత్రిగా ఎన్.రంగస్వామి ప్రమాణ స్వీకారం చేశారు. లోక్ భవన్‌లో లెఫ్టినెంట్ గవర్నర్ కె. కైలాసనాథన్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. నమశ్శివాయం, మల్లాడి కృష్ణారావు కేబినెట్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. పుదుచ్చేరిలో ఐదోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ఎన్.రంగస్వామి రికార్డు నెలకొల్పారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ సహా పలువురు సీనియర్ బీజేపీ నాయకులు, మిత్రపక్షాల నేతలు, ఎన్నికైన ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు. ముఖ్యమంత్రిగా ..మిగతా 2లో



# బీజింగ్ చేరుకున్న ట్రంప్

**9 ఏళ్ల తరవాత మళ్లీ చైనా పర్యటన**

**బీజింగ్, వేం13, (నమస్తే ఉదయం)**

మూడు రోజుల పర్యటన కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బీజింగ్‌కు చేరుకున్నారు. చివరిసారి 2017లో ట్రంప్ చైనా వెళ్లారు. దాదాపు తొమ్మిదేళ్ల తర్వాత మళ్లీ చైనా పర్యటనకు వెళ్లారు. ఇరాన్ యుద్ధం, చైనాతో ట్రేడ్ వార్, తైవాన్‌కు అమెరికా ఆయుధాల విక్రయం నేపథ్యంలో ఈ పర్యటనపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఆయా విషయాలపై చైనా అధ్యక్షుడు జిన్ పింగ్‌తో ట్రంప్ చర్చించనున్నట్లు సమాచారం. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో పాటు పలువురు ప్రముఖ పారిశ్రామికవేత్తలు కూడా చైనా చేరుకున్నారు. ప్రపంచ కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ కూడా ట్రంప్‌తో పాటు చైనా వెళ్లారు. తాను కూడా బీజింగ్ చేరుకున్నట్లు మస్క్ ట్వీట్ చేశారు. అమెరికా అధికారులతో పాటు యాపిల్ సీఈవో టిమ్ కుక్, ఎన్‌విడియాకు చెందిన జెన్సన్ హువాంగ్ వంటి అగ్రశ్రేణి కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్‌లు కూడా చైనాకు వెళ్లినట్టు సమాచారం . చైనాతో అమెరికా టెక్‌కు సంబంధించి పెద్ద ఒప్పందం

# విశ్వాస పరీక్షలో నెగ్గిన విజయ్

మొదటి పేజీ తరువాయి...

ఓటు వేశారు. అన్నాడీఎంకేకు చెందిన పలువురు రెబెల్ ఎమ్మెల్యేలూ విజయ్‌కు మద్దతుగా నిలిచారు. ఇక డీఎంకే ఈ విశ్వాసపరీక్షను బహిష్కరించింది. పార్టీకి చెందిన 59 మంది ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు. దీంతో, సభలో సభ్యుల సంఖ్య తగ్గి మ్యాజిక్ మార్కులో కూడా ఆ మేరకు కోత పడింది. ఈ క్రమంలో బలపరీక్షలో సీఎం విజయ్ సులువుగా నెగ్గారు. ఈ సందర్భంగా సీఎం విజయ్ ప్రసంగిస్తూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తమ ప్రభుత్వంలో అందరికీ సమాన అవకాశాలు ఉంటాయని హామీ ఇచ్చారు. ప్రజలను నమ్ముకునే ఎన్నికల బరిలోకి దిగామని గుర్తు చేసుకున్నారు. అన్ని వర్గాలకు తమపై నమ్మకం ఉందని అన్నారు. తమను గెలిపించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఇక టీవీకేకు మద్దతిచ్చిన అన్నాడీఎంకే రెబెల్ ఎమ్మెల్యేల తరపున సీనియర్ నేత వేలుమణి మాట్లాడుతూ తాము ఎలాంటి మంత్రి పదవులనూ ఆశించట్లేదని అన్నారు. ప్రలోభాలు చూపించి మద్దతు కూడగట్టాల్సిన అవసరం తమకు లేదని సీఎం విజయ్ ఈ సందర్భంగా బదులిచ్చారు. తమ ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతిచ్చిన పార్టీలకు మరోసారి కృతజ్ఞతలు తెలియజేశారు. మా ప్రభుత్వం ఐదేళ్ల పాటు ఉంటుంది. లౌకిక విధానాన్ని అవలంబిస్తూ పాలన సాగిస్తాం. గత ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తాం. మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టిసారిస్తాం. అందరికీ సామాజిక న్యాయాన్ని అందించే బాధ్యత మాది' అని విజయ్ పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా ఓఎస్‌డీ నియామకంపై వచ్చిన విమర్శలపై స్పందిస్తూ.. దాన్ని పునఃసమీక్షిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రికి ప్రత్యేక విధుల అధికారి గా రిక్కి రాధన్ పండిట్ వెట్రివేల్‌ను నియమించడంపై పలు పార్టీల నుంచి వ్యతిరేకత ఎదురైంది. అంతకుముందు చర్చ సందర్భంగా శాసనసభలో ఒకింత గందరగోళం నెలకొంది. అన్నాడీఎంకే అధినేత, మాజీ సీఎం పళనిసామి మాట్లాడుతూ.. విజయ్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. తమ ఎమ్మెల్యేలకు ఆయన డబ్బులు ఆఫర్ చేశారని ఆరోపించారు. బలపరీక్షకు ముందు



తమ పార్టీ ఎమ్మెల్యేలను సీఎం కలవడం సమంజసం కాదని పేర్కొన్నారు. అన్నాడీఎంకే పార్టీ ఐక్యంగానే ఉందని.. తమ ఎమ్మెల్యేలంతా విజయ్‌కు వ్యతిరేకంగా ఓటేస్తారని పళనిస్వామి తెలిపారు. అయితే, ఈ వ్యాఖ్యలను అన్నాడీఎంకే రెబల్ వర్గం ఎమ్మెల్యేలు ఖండించారు. తామంతా విజయ్‌కే మద్దతిస్తామని రెబల్ వర్గం నేత వేలుమణి స్పష్టంచేశారు. ఇక చర్చలో డీఎంకే ఎమ్మెల్యే ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ విజయ్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. 'ఈ రాష్ట్రానికి రియల్ ప్రభుత్వం కావాలి. రీల్ ప్రభుత్వం కాదు. టీవీకే ప్రభుత్వానికి మెజార్టీ లేదు. మా కూటమిలోని పార్టీలు ఇప్పుడు మద్దతివ్వడం వల్లే విజయ్ గట్టెక్కగలుగుతున్నారు. ప్రభుత్వ ఏర్పాటు కోసం ఎమ్మెల్యేల కొనుగోళ్లకు పాల్పడ్డారు. దీనివల్ల రాష్ట్ర ప్రతిష్ట దెబ్బతింటోంది' అని ఉదయనిధి విమర్శించారు. విజయ్‌ను రాష్ట్రంలో మెజారిటీ ప్రజలు తిరస్కరించారని అన్నారు. విశ్వాసపరీక్ష సందర్భంగా అన్నాడీఎంకే మద్దతును కొనుగోలు చేసినట్టు ఆరోపణలు ఉన్నాయని అన్నారు. ఇప్పటివరకూ డీఎంకే అమలు చేసిన పథకాలను కొనసాగించాలని కూడా డిమాండ్ చేశారు. అనంతరం బలపరీక్ష ఓటింగ్‌లో తాము పాల్గొనబోమంటూ సభ నుంచి డీఎంకే సభ్యులు వాకౌట్ చేశారు. 234 శాసనసభ స్థానాలున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే పార్టీ 108 స్థానాల్లో గెలుపొందింది. ఇందులో విజయ్ రెండుచోట్ల పోటీ చేశారు. డీఎంకే 59, అన్నాడీఎంకే 47 చోట్ల గెలుపొందింది. కాంగ్రెస్ 5, పీఎంకే 4, ఐయూఎంఎల్ 2, సీపీఐ 2, వీసీకే 2, సీపీఎం 2, భాజపా 1, డీఎండీకే 1, ఏఎంఎంకే 1 చోట విజయం సాధించాయి



## పుదుచ్చేరి సిఎంగా రంగస్వామి ప్రమాణం

మొదటి పేజీ తరువాయి...

ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం మీడియాతో రంగస్వామి మాట్లాడారు. ఎన్డీయే కూటమికి మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. తమ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిపై మరింతగా దృష్టి సారిస్తుందని, ప్రజా సంక్షేమం కోసం అవసరమైన అన్ని పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. పుదుచ్చేరిని ప్రధాన అభివృద్ధి, పర్యాటక కేంద్రంగా మార్చనున్నట్లు కూడా ఆయన తెలిపారు. పుదుచ్చేరిని సింగపూర్‌లా అభివృద్ధి చేయబోతున్నట్లు సీఎం రంగస్వామి ప్రకటించారు. పుదుచ్చేరిలో ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంపై ఎక్స్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ప్రమాణ స్వీకారం చేసిన ముఖ్యమంత్రి, మంత్రులకు శుభాకాంక్షలు తెలుపుతూ పోస్టు పెట్టారు. 'పుదుచ్చేరి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఎన్.రంగస్వామికి అభినందనలు. అక్కడ అభివృద్ధి ప్రస్థానాన్ని బలోపేతం చేసిన అనుభవజ్ఞుడైన, సమర్థవంతమైన పరిపాలకుడిగా ఆయన తనదైన ముద్ర వేశారు. కొత్త మంత్రులు పురోగతికి దోహదపడతారని, అక్కడి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తారని విశ్వాసం వ్యక్తం చేస్తున్నాను' అని మోదీ పోస్టు చేశారు. 30 స్థానాలున్న పుదుచ్చేరి అసెంబ్లీకి ఇటీవల ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి మెజారిటీ సీట్లు గెలుచుకుంది. ఈ కూటమిలో సీఎం రంగస్వామికి చెందిన ఆల్ ఇండియా ఎన్ఆర్ కాంగ్రెస్ 12 స్థానాలు గెలుచుకోగా, బీజేపీ 4 స్థానాలను కైవసం చేసుకుంది. ఏఐఏడీఎంకే, ఎల్జేకే చెరో స్థానాన్ని దక్కించుకున్నాయి. మరోవైపు ప్రతిపక్షాలైన డీఎంకే 5 స్థానాలు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ఒక స్థానం గెలుచుకున్నాయి. ఇక, విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం రెండు స్థానాలతో ఖాతా తెరిచింది.

# పశువుల అక్రమ రవాణాపై నిఘా

### బక్రీద్ సందర్భంగా ప్రత్యేక చర్యలు
### రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 203 చెక్ పోస్టుల ఏర్పాటు
### ఘర్షణలు తలెత్తకుండా కఠిన చర్యలకు ఆదేశం
### అధికారులతో డిజిపి సివి ఆనంద్ వీడియో కాన్ఫరెన్స్

**హైదరాబాద్,మే13 (నమస్తే ఉదయం)**

ఈ నెల 27వ తేదీన జరిగే బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల అక్రమ రవాణాను పూర్తిగా నిరోధించాలని పోలీస్ అధికారులను డిజిపి సివి ఆనంద్ ఆదేశించారు. అలాగే సోషల్ మీడియాలో పుకార్లు పుట్టించే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. తెలంగాణలో బక్రీద్ పండుగను పురస్కరించుకుని శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా పోలీస్ యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపడుతోందని డీజీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. బుధవారం ఆయన వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీస్ కమిషనర్లు, జిల్లా ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, పశు సంవర్ధక శాఖ సెక్రటరీ కే. ఇలంబర్తి తదితరులతో కలిసి డీజీపీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడారు. ముఖ్యమంత్రి స్థాయిలో జరిగిన చర్చలు, అనంతరం ఉప ముఖ్యమంత్రి నిర్వహించిన సమీక్షా సమావేశ నిర్ణయాల మేరకు నిర్ణయాలు తీసుకున్నారు. బక్రీద్ పండుగ ఇతర పండుగల కంటే అత్యంత సున్నితమైనదని, ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా రెండు వర్గాల మధ్య ఘర్షణలు తలెత్తకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఇటీవల పశువుల అక్రమ రవాణా ఘటనలు వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో, స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ అమలు కోసమే ఈ వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పశువుల రవాణా విషయంలో కౌ స్లాటర్ యాక్ట్-1977, ట్రాన్స్‌పోర్ట్



యాక్ట్-1978, ప్రివెన్షన్ ఆఫ్ క్రూయల్టీ-1960 చట్టాలను కచ్చితంగా అమలు చేయాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లో 52 అంతరాష్ట్ర చెక్ పోస్టులతో పాటు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 203 చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు డీజీపీ వెల్లడించారు. అనుమానాస్పద ప్రాంతాల్లో తనిఖీలను ముమ్మరం చేయాలని, ముఖ్యంగా రానున్న 15 రోజుల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో జరిగే పశువుల సంతలపై ప్రత్యేక నిఘా ఉంచాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. చెక్ పోస్టుల వద్ద పశువుల రవాణాకు సంబంధించిన 'ఫిట్ టు ట్రాన్స్‌పోర్టేషన్', 'ఫిట్ టు స్లాటర్' వంటి ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, పండుగ ముగిసే వరకు ఈ తనిఖీలు నిరంతరాయంగా కొనసాగాలని ఆదేశించారు. శాంతిభద్రతల విషయంలో ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని డీజీపీ హెచ్చరించారు. పశువుల రవాణాపై ఎవరికైనా అనుమానం ఉంటే పోలీసులకు సమాచారం అందించాలే తప్ప, నేరుగా రోడ్లపైకి వచ్చి ఘర్షణ వాతావరణం సృష్టించకూడదని ఖురేషీలు, గోరక్షక బృందాలకు సూచించారు. నిబంధనలు మీరి రాద్ధాంతం చేసే వారిపై అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు సస్పెక్ట్ షీట్లు కూడా ఓపెన్ చేస్తామని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు రెండువర్గాల వారితో విడివిడిగా సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని కోరారు. పోలీస్, మున్సిపల్ పశుసంవర్ధక, రెవెన్యూ శాఖలు సమన్వయంతో వ్యవహరించాలని, ఇందుకోసం ప్రత్యేక వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేసుకొని సమాచారాన్ని ఎప్పటికప్పుడు పంచుకోవాలని సూచించారు. సీజ్ చేసిన పశువులను సంరక్షించేందుకు తగిన విస్తీర్ణంలో క్యాటిల్ పాండ్‌లను ఏర్పాటు చేయాలని, అక్కడ పశువులకు అవసరమైన సౌకర్యాలు ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. అలాగే సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా ఉంచాలని, గందరగోళం సృష్టించేలా పోస్టులు పెట్టే వారిని స్టేషన్లకు పిలిపించి హెచ్చరించాలని చెప్పారు. గతంలో బక్రీద్ సందర్భంగా నమోదైన కేసులను దృష్టిలో ఉంచుకుని, ఈసారి ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని స్పష్టం చేశారు. మున్సిపల్ అధికారులు బక్రీద్ పండుగ అప్రమత్తతో ఉన్నారని స్పెషల్ సీఎస్ జయేశ్ రంజన్ తెలిపారు. కౌ స్లాటర్ యాక్ట్, ట్రాన్స్‌పోర్ట్ యాక్ట్, ప్రివెన్షన్ ఆఫ్ క్రూయల్టీ చట్టాలను తప్పనిసరిగా పాటించాలని అన్నారు. పశుసంవర్ధక శాఖ సెక్రటరీ కె. ఇలంబర్తి మాట్లాడారు. పశువుల రవాణాకు సంబంధించిన సర్టిఫికెట్లను ఇచ్చేందుకు వెటర్నరీ డాక్టర్లను అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు. అవసరమైన ప్రాంతాల్లో వెటర్నరీ డాక్టర్లు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ గోపీ, శాంతిభద్రతల డీజీపీ మహేశ్ ఎం భగవత్, ఐజీపీలు చంద్రశేఖర్ రెడ్డి, షానవాజ్ ఖాసిం, కార్తికేయ, ఇంటెలిజెన్స్ డీఐజీ భాస్కరన్ తదితరులు తగు సూచనలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పోలీస్ కమిషనర్లు, అన్ని జిల్లాల ఎస్పీలు, వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.

## బీజింగ్ చేరుకున్న ట్రంప్

మొదటి పేజీ తరువాయి...



చేసుకునే అవకాశం ఉన్నట్టు వార్తలు వస్తున్నాయి . ఇదే సమయంలో ఇరాన్ యుద్ధం కూడా ఈ సమావేశానికి ప్రధాన అజెండాగా మారింది. చైనా ప్రభావంతో ఇరాన్‌పై ఒత్తిడి తీసుకురావాలని ట్రంప్ భావిస్తున్నట్లు సమాచారం. బీజింగ్ విమానాశ్రయంలో ట్రంప్‌నకు ఘన స్వాగతం లభించింది. చైనా ఉపాధ్యక్షుడు హాన్ జెంగ్, ట్రంప్‌నకు స్వాగతం పలికారు.

## భారీగా తగ్గిన ప్రధాని కాన్వాయి

మొదటి పేజీ తరువాయి...

మంత్రులు కూడా తమ అధికారిక కాన్వాయ్‌లలో వాహనాల సంఖ్యను తగ్గించుకున్నారు. అనవసర ప్రయాణాలను తగ్గించాలని, జాతీయ వనరులను పరిరక్షించాలని ప్రధాని ఇటీవల పిలుపునిచ్చిన క్రమంలో బాధ్యతాయుతమైన ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించడం, పరిపాలనాపరమైన పొదుపు చర్యలు చేపట్టడం వంటి విస్తృత ప్రయత్నాలలో భాగంగా ఈ చర్యను పరిగణిస్తున్నారు.

## ఖమ్మం, వరంగల్, కరీంనగర్‌లకు ఓఆర్ఆర్‌లు

మొదటి పేజీ తరువాయి...

కేంద్రంగా అభివృద్ధి ప్రణాళిక ఉండాలి. మున్సిపాలిటీల్లో సోలార్ ఎనర్జీ ప్లాంట్లు ఏర్పాటు చేయాలి. రేడియేషన్ తగ్గింపునకు మల్టీ యుటిలిటీ టవర్స్ ఏర్పాటు చేయాలి. సింగరేణి సీఎస్ఆర్ నిధులను స్థానికంగానే ఖర్చుపెట్టాలి. నల్గొండ, యాదగిరిగుట్ట మధ్య టెంపుల్ కారిడార్ ఏర్పాటు చేయాలి. ఆదిలాబాద్, నాగోబా, బాసర, కడెం ప్రాజెక్టులను కలుపుతూ టూరిజం కారిడార్ ఏర్పాటు చేయాలి. అలంపూర్ జోగులాంబ ఆలయాన్ని అభివృద్ధి చేయాలి. మహబూబాబ్ నగర్, భూత్పూర్, జడ్చర్లను కలిపి కారిడార్ ఏర్పాటు చేయాలి. కొత్తగూడెం, పాల్వంచ, సుజాతనగర్‌ను కలిపి కారిడార్ ఏర్పాటు చేయాలి. పెద్ద మున్సిపాలిటీలకు సమీపంలో రేడియల్ రోడ్లు ఉండాలి. వరంగల్, కరీంనగర్, ఖమ్మం కారిడార్ తెలంగాణకు కీలకం. రక్షణ శాఖ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేస్తారు" అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

## 15న ఆధారాలతో విచారణకు వస్తా

మొదటి పేజీ తరువాయి...

దర్యాప్తునకు పూర్తిస్థాయిలో సహకరిస్తానని భగీరథ తెలిపారు. ఈ కేసు దర్యాప్తులో అవసరమైన సమాచారం అందించేందుకు సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. బండి భగీరథ పంపిన లేఖ ప్రస్తుతం పోలీసు వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. మే 15వ తేదీన జరగనున్న విచారణలో ఆయన సమర్పించే ఆధారాలు కీలకంగా మారే అవకాశం ఉంది. అయితే భగీరథ బెయిల్ కేసులో గురువారం 14న హైకోర్టులో విచారణ జరగాల్సి ఉంది.

## ములాయం చిన్నకొడుకు ప్రతీక్ హఠాన్మరణం

### ఆస్పత్రికి తీసుకెళ్లే లోగానే మరణించినట్లు వెల్లడి
### ప్రతీక్ మృతికి అఖిలేశ్, సిఎం యోగి సంతాపం

**లక్నో,మే13 (నమస్తే ఉదయం)**

సమాజ్‌వాదీ పార్టీ వ్యవస్థాపకుడు, దివంగత ములాయం సింగ్ యాదవ్ చిన్న కుమారుడు ప్రతీక్ యాదవ్ (38) హఠాన్మరణం చెందారు. బుధవారం ఉదయం 6:15 గంటల సమయంలో ప్రతీక్ యాదవ్ తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో కుటుంబ సభ్యులు ఆయన్ను లక్నో ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే ఆయన చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ప్రతీక్ యాదవ్ మరణానికి గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. ప్రాథమిక పరిశీలనలో ఆయన శరీరంపై ఎటువంటి గాయాల గుర్తులు కనిపించలేదని వైద్యులు పేర్కొన్నారు. మరణానికి గల కారణాన్ని నిర్ధారించడానికి కింగ్ జార్జ్ మెడికల్ యూనివర్సిటీ వైద్యుల బృందం మృతదేహానికి పోస్ట్‌మార్టం నిర్వహించనుంది. ప్రతీక్ యాదవ్.. మూలాయం సింగ్ యాదవ్ రెండో భార్య కుమారుడు, బీజేపీ నాయకురాలు అపర్ణా యాదవ్ భర్త. రాజకీయ కుటుంబంలో జన్మించినప్పటికీ, ప్రతీక్ యాదవ్ ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉంటూ రియల్ ఎస్టేట్, ఫిట్‌నెస్ రంగాల్లో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన అకాల మరణం ములాయం సింగ్ యాదవ్ కుటుంబంలో, రాజకీయ వర్గాల్లో తీవ్ర



విషాదాన్ని నింపింది. ప్రతీక్ కొంతకాలంగా ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతున్నారు. దీనికి చికిత్స కూడా తీసుకుంటున్నారు. ఈరోజు ఉదయం ఆయన ఆరోగ్యం క్షీణించడంతో కుటుంబసభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించినా ప్రయోజనం లేకపోయింది. ఉత్తర్‌ప్రదేశ్ రాజకీయాల్లో యాదవ్ కుటుంబం కీలకంగా ఉన్నప్పటికీ.. ఆయన మాత్రం దూరంగా ఉండేవారు. 2011లో ప్రతీక్-అపర్ణ వివాహం జరిగింది. అయితే ఇటీవల వీరిమధ్య విభేదాలు తలెత్తాయి. అపర్ణ వల్ల తమ కుటుంబసభ్యుల మధ్య అనుబంధాలు దెబ్బతిన్నాయంటూ భార్యపై ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. వ్యక్తిగత స్వార్థంతో తమ కుటుంబాన్ని ఆమె ధ్వంసం చేశారంటూ జనవరిలో ఆయన చేసిన పోస్టు చర్చనీయాంశమైంది.

## నేడు ఎపి కేబినేట్ భేటీ

### పలు కీలక అంశాలపై చర్చ

**అమరావతి,మే13 (నమస్తే ఉదయం)**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గురువారం కేబినెట్ భేటీ జరగనుంది. ఉదయం 10:30 గంటలకు ఏపీ సచివాలయంలో మంత్రిమండలి సమావేశం కానుంది. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పొదుపు పిలుపు, చర్యలపై సీఎం, మంత్రులు ప్రత్యేకంగా చర్చించనున్నారు. అనంతరం దీనిపై అధికారులు, మంత్రులకు సీఎం చంద్రబాబు పలు కీలక సూచనలు చేసే అవకాశం కనిపిస్తోంది. ఏపీలోని ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ అంశంపైనా మంత్రిమండలిలో సుదీర్ఘంగా చర్చించనున్నారు. 17వ ఎస్ఐపీబీ ఆమోదించిన పలు అంశాలపైనా చర్చించి ఆమోదం తెలపనున్నారు. మొత్తం 25 ప్రాజెక్టులకు సంబంధించి రూ.2,01,023 కోట్ల పెట్టుబడులకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. విశాఖలో రూ.1 లక్ష కోట్లతో రిలయన్స్ డేటా సెంటర్‌కు మంత్రిమండలి ఆమోదం తెలపనుంది. సత్యసాయి జిల్లాలో రూ.51 వేల కోట్లతో సోలార్ పవర్ ఎ÷-లాంట్‌కు ఆమోదం ఇవ్వనుంది. కడపలో రూ.12 వేల కోట్లతో అదానీ గ్రూప్ హైడ్రో ఎనర్జీ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుకు ఆమోదముద్ర వేయనుంది. తిరుపతిలో రూ.2,500 కోట్లతో రాయల్ ఎన్‌ఫీల్డ్ ద్విచక్రవాహన తయారీ పరిశ్రమకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. పలు కీలక సంస్థలకు భూ కేటాయింపులకు సంబంధించి సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రిమండలి ఆమోదం తెలపనుంది.

## భక్తి శ్రద్ధలతో శ్రీ పోచమ్మ దేవాలయంలో

# త్రయోదశ వార్షికోత్సవ పూజలు


కుంకుమార్చనలో పాల్గొన్న మహిళా భక్తులు


దేవతా మూర్తుల విగ్రహాలతో చెట్టిగారి నరేందర్ రావు దంపతులు


శ్రీ యోగానంద సరస్వతి స్వామి కి దక్షిణ సమర్పించుకుంటున్న ఆలయ ధర్మకర్తలు

**బుద్వేల్, మే 13 (నమస్తే ఉదయం)**

హైదర్‌గూడ శ్రీ పోచమ్మ దేవాలయంలో బుధవారం త్రయోదశ వార్షికోత్సవ పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు చెట్టిగారి నరేందర్ రావు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలు జరిగాయి. హైదరూడ బస్తీకి చెందిన వం దలాది మంది మహిళలు కుంకుమార్చన లో పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. శ్రీ జగద్గురువులు ఆదిశంకరాచార్య పరంపర యోగానంద సరస్వతీ స్వామి చేతుల మీదుగా అమ్మవారికి పూజలు చేశారు. ఆలయ అర్చకులు మహేశ్ పంతులు ఈ పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. కన్నుల పండువగా జరిగిన పూజా కార్యక్రమాలలో ఆలయ ధర్మకర్త చెట్టిగారి నరేందర్ రావు కుటుంబ సభ్యులతో


అమ్మ వారికి పూజలు చేస్తున్న శ్రీ యోగానంద సరస్వతి స్వామి వారు


బుద్వేల్‌లో గల జోనల్ కార్యాలయంలో రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి

పాటు బాబాయి చెట్టిగారి రమేశ్ రావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. బీజేపీ నాయకులు ఎం కొమురయ్య, జయానంద్ రెడ్డి, సులిగె వెంకటేశ్ లతో పాటు సామాజిక కార్యకర్త మ్యాడం మధుసూదన్ తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అమ్మ వారిని దర్శించుకున్న బీజేపీ నాయకులు ఎం కొమురయ్య, ఎస్ జయానంద్ రెడ్డి, సులిగె వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అసలు కృష్ణారోడ్డే (భీంనగర్) టార్గెట్ ఎందుకు..??

**ఫుడ్ జోన్‌గా విస్తరిస్తున్న భీంనగర్ పై ఎందుకు వివక్ష**

**డ్రైనేజీ పై అక్రమణలు అంటున్నారు. పాతబస్టాండ్ రాజీవ్ మార్గ్ లో అంతకు మించి అక్రమణలు, డ్రైనేజీ కాలువల మూసివేతలు**

**వానలొస్తే నదులను తలిపిస్తోంది.**

**నానొస్తే కొత్త బస్టాండ్ లో మురుగు నీరు ఎందుకు పారుతోంది?**

**రాజీవ్ మార్గ్ (విజయ్ మెస్) దగ్గర రోడ్డు ఎందుకు బ్లాక్ అవుతోంది**

**తేర్ల వద్ద ఎందుకు పొంగిపొర్లుతోంది**

**గద్వాల కృష్ణా రోడ్డు (భీంనగర్) పైనే అధికారుల నజర్ ఎందుకు పెట్టారు.**

**అధికారులు కొన్నింటిని కూల్చివేసి మరికొన్నింటిని వదిలేశారు**

**దీనిలో మతలబ్ ఏమిటి?**

**భీంనగర్ ఆదర్శంగా తీసుకుని పాతబస్టాండ్ ,రాజీవ్ మార్గ్, పాత కూరాగాయల మార్కెట్ వంటి ప్రాంతాలలో మున్సిపల్ అధికారులు ఇలాంటి చర్యలు తీసుకోనున్నారా?**

**ఆక్రమణల నిర్మాణాల తొలగింపు వెనుక అసలు కారణమేంటి?**

**గద్వాల జిల్లా ప్రతినిధి,మే13(నమస్తే ఉదయం)**

ఎటు చూసిన పార్కింగ్ చేసుకోవడానికి వీలుగా ఉండే విశాలమైన రోడ్లు గద్వాల పట్టణం కృష్ణారోడ్డులో కనిపిస్తున్నాయి. గత కొన్నేళ్లుగా భీంనగర్( కృష్ణవేణి చౌరస్తా నుంచి నదీ అగ్రహారం రోడ్డు) కు ఫుడ్ జోన్ గా మంచి గుర్తింపు వచ్చింది. ఉదయం, సాయంత్రం వేళలో ఎప్పుడు రుచికరమైన టిఫిన్స్, జొన్న రొట్టెలు, చాట్ బండార్, శాఖహారం, మాంసాహారంతో పాటు చాయ్ హోటల్స్ ఉ ండటంతో పబ్లిక్ మొత్తం భీంనగర్ వైపే పరుగులుతీస్తోంది. ఇప్పుడిప్పుడే వైద్యరంగంలో నే ప్రముఖులు హాస్పిటల్స్ ప్రారంభించి ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు. ఇలా పల్లె నుంచి పట్టణం దాక పబ్లిక్ మొత్తం భీంనగర్ కనిపిస్తుండటంతో అందరి చూపు కృష్ణారోడ్డు వైపై పడింది. కిల్లో మీటర్ మేర ఉన్న కృష్ణారోడ్డు లో ఏ చిన్న చాయ్ కొట్టుపెట్టుకున్న బతకవచ్చు అనే ధీమా చిరు వ్యాపారస్తులలో చిగురిస్తుంది. అలాంటి కృష్ణారోడ్డు లోని షాపుల యజమానులు(కొందరు మాత్రమే) కాసుల కోసం కక్కుర్తి పడి హద్దు దాటి రోడ్ల మీద వ్యాపారం చేసుకోవడానికి యత్నించారు. కొందరు అక్రమంగా డబ్బాలు వేసి కిరాయిలకు ఇచ్చారు. మరికొందరైతే ఏకంగా పార్కింగ్ రోడ్డును తన ఆస్థి అని చూపి వేలలో కిరాయి రాబట్టుతున్నారు. ఇలా ఎవరికి వారు కబ్జాలకు చేసుకుని విశాలంగా ఉన్న రోడ్లను ఇరుకుగా మార్చేయడంతో పాటు





డ్రైనేజీ కాలువలు సైతం ఆక్రమించుకుని నిర్మించారు. దీంతో వర్షాకాలంలో వర్షపు నీరు డ్రైనేజీ కాలువలో పారకుండా రోడ్లపై నిలిచి గుంతలు ఏర్పడి రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్న ఘటనలు కూడా ఉన్నాయి. మొదట భీంనగర్ లోనే ఎంక్రోచ్ మెంట్ ఎందుకు ప్రారంభించారని, గద్వాల పట్టణంలో పాతబస్టాండ్, కూరగాయాల మార్కెట్, రాజీవ్ మార్గ్ వంటి రద్దీ ప్రాంతాల లో అక్రమణ నిర్మాణాలు, రోడ్లపై తోపుడు బండ్లు పెట్టుకుని వ్యాపారాలు చేస్తున్న వారిపై కొరడా ఎందుకు ఝులిపించడం లేదని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. అయితే, దీనిపై అధికారుల వాదన మరోలా ఉంది. భీంనగర్ ప్రస్తుతం వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం కాబట్టి, ఇక్కడ ఆక్రమణలను ముందే అరికట్టి 'ఆదర్శ రోడ్డుగా తీర్చిదిద్దాలని, ఆ తర్వాత ఈ విధానాన్ని పట్టణమంతా విస్తరించాలని అధికారులు భావిస్తున్నట్లు తెలుస్తోంది. అక్రమ నిర్మాణాల తొలగింపు మంచిదే అయినా, అది పారదర్శకంగా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు. ట్రాఫిక్ సమస్య లేని, సుందరమైన భీంనగర్‌ను చూడాలన్నది అధికారుల ఆశయం అయితే, వివక్ష లేకుండా అందరి ఆక్రమణలను తొలగించాల్సిన బాధ్యత వారిపై ఉంది అని పట్టణ ప్రజలు బావిస్తున్నారు.

**అక్రమణలకు తొలగింపునకు ఆజ్యం పోసిందెవరు**

భీమ్ నగర్‌లో డ్రైనేజీ కాలువలను అక్రమించుకుని నిర్మాణాలు చేపట్టడంతో వర్షాకాలంలో వర్షపు నీరు నిలిచిపోయి రోడ్లు గుంతలుగా మారి ప్రజలు , వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు. గుంతలుగా మారిన రోడ్లను మరమ్మతులు నోచుకోలేక స్థానికులే గుంతలను పూడ్చారు. ఇలా వర్షాకాలంలో భీంనగర్ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవడంతో స్థానికులు అనేక మార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకునే పాపాన పోలేదు. దీనికి తోడు గద్వాలలోని శ్రీసంతాన వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా నెలరోజుల పాటు చిన్నజాతర జరుగుతోంది. అనేక సంవత్సరాలుగా ఈ చిన్న జాతరకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన చిరు వ్యాపారులు(మిఠాయి, ఆటవస్తువులు , వంటసామాగ్రి, ఇతర దుకాణాలు) దుకాణాలు వేసి జీవనం పొందేవారు. గత సంవత్సరం మా షాపుల ముందు దుకాణాలు వేసుకోవద్దని యజనానులు హుక్కుం జారీ చేయడంతో చిరువ్యాపారుల కడుపు కొట్టినట్లయింది. ఈ క్రమంలో స్థానిక బిల్డింగ్ ఓనర్లు జాతర ఇక్కడ కొనసాగించొద్దని కోర్టు మెట్లు ఎక్కిన దాఖలున్నాయి. ఆనవాయితిగా వస్తున్న జాతరపై కొందరు బిల్డింగ్ ఓనర్లు జాతర జరిగకుండా ఆపడంతో ఈ రాద్ధంతం పట్టణ ం మొత్తం పాకింది. ఇలా అనేక కారణాలు ఈ రోడ్డు అక్రమణల తొలగింపునకు ఆజ్యం పోసిందని చెప్పుకోవచ్చు.

**ఎందుకు భీంనగర్‌నే టార్గెట్ చేశారు?**

పాత బస్టాండ్, పాత కూరగాయల మార్కెట్, రాజీవ్ మార్గ్ వంటి అనేక ప్రాంతాలను వదిలి మున్సిపల్ అధికారులు భీంనగర్‌నే ఎందుకు ఎంచుకున్నారనే ప్రశ్న సామాన్యుల్లో మెదులుతోంది. అయితే, దీనిపై అధికారుల వాదన మరోలా ఉంది. భీంనగర్ ప్రస్తుతం వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం కాబట్టి, ఇక్కడ ఆక్రమణలను ముందే అరికట్టి 'ఆదర్శ రోడ్డుగా తీర్చిదిద్దాలని, ఆ తర్వాత ఈ విధానాన్ని పట్టణమంతా విస్తరించాలని అధికారులు భావిస్తున్నట్లు తెలుస్తోంది.

**ప్రశ్నిస్తున్న ప్రజలు.. మౌనంలో కౌన్సిలర్లు?**

కొన్నిచోట్ల మాత్రమే కూల్చివేతలు జరగడంపై "ఎవరి మెప్పు కోసం ఈ చర్యలు?" అని బాధితులు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు, భీంనగర్ ప్రాంతానికి చెందిన కౌన్సిలర్లు (16,17,18,19 వార్డు) అక్రమణలు తొలగిస్తుంటే ఏ మేరకు అక్రమణలు తొలగిస్తున్నారు అని కనీసం సందర్శించిన దాఖలు లేవు. రెండు రోజుల నుంచి మున్సిపల్ అధికారుల చేపట్టిన అక్రమణల తొలగింపు బాధితుల పక్షాన నిలబడతారా లేక అధికారుల చర్యలకు మద్దతు తెలుపుతారా అని స్థానికులు ఎదురుచూస్తున్నారు.

# ఘనంగా హైదర్‌గూడ నల్లపొచమ్మ దేవాలయ ప్రథమ వార్షికోత్సవం

**రాజేంద్రనగర్,మే13(నమస్తే ఉదయం)**

అత్తాపూర్ సర్కిల్ హైదర్‌గూడలోని శ్రీశ్రీశ్రీ నల్లపొచమ్మ దేవాలయ ప్రథమ వార్షికోత్సవ ఉత్సవాలు బుధవారం అంగరంగ వైభవంగా జరిగాయి.బాబు జగ్జీవన్‌రామ్ యూత్ అసోసియేషన్, ప్రణవ భక్త సమాజం ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలను నిర్వహించారు. తెల్లవారుజామున సునమస్తే సేవ,మంగళ వాయిద్యాలతో అమ్మవారికి పంచామృత అభిషేకం, అలంకరణ, గణపతి పూజ, పుణ్యాహవాచనం,రక్షాబంధన,దీపారధన, మండపారధన,వరుణకలావాహనం,హోమాలు నిర్వహించారు.ఉదయం 11గంటలకు పూర్ణాతి, కలశ,ఉ





ద్వసన,శిఖర అభిషేకం,తీర్థప్రసాద వితరణ, అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.సాయంత్రం బస్తీలలోని మహిళలు మట్టికుండల్లో బోనాలను తయారు చేసి అమ్మవారికి ఊరేగింపుగా వచ్చి సమర్పించారు.బ్యాండు వాయిద్యాలు,సిగసత్తుల నృత్యాసాలు, యువతియువకులు,చిన్నారుల కేరింతల మధ్య ఉత్సవాలు ఘనంగా జరిగాయి.



## తడి, పొడి చెత్తను వేరుగా ఇవ్వాలి: డిఈ తిరుపతి

**రాజేంద్రనగర్,మే13(నమస్తే ఉదయం)**

తడి,పొడి చెత్తను వేరు చేసి ప్రతి వీధిలోకి వచ్చే స్వచ్ఛ ఆటోలకు ప్రజలు అందజేయాలని సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ డిఈ తిరుపతి సూచించారు. బుధవారం 99రోజుల "ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక"కార్యక్రమంలో భాగంగా కాటేదాన్ డివిజన్ లోని మార్కండేయనగర్ లో తడి చెత్త,పొడి చెత్తపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డిఈ తిరుపతి మాట్లాడుతూ...పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని,డ్రైనేజీల్లో ఎలాంటి చెత్త వేయవద్దన్నారు.ప్రతి ఇంట్లో నాలుగు రకాల చెత్తను తప్పనిసరిగా వేరు చేస్తేనే దాన్ని మళ్లీ ఉపయోగంలోకి తెచ్చేందుకు అవకాశం ఉంటుందన్నారు.ఒకదానిలో తడి,రెండో దానిలో పొడి,మూడో దానిలో స్టేషనరీ హాస్పిటల్ కు సంబంధించిన వస్తువులు,నాలుగో దానిలో ఎలక్ట్రానిక్ వస్తువులను వేయాలని తెలిపారు. చెత్తను వేరు చేసి అందించేలా ఆయా ఇంటి యజమానులకు అవగాహన కల్పించారు.తడి,పొడి చెత్తను వేర్వేరుగా తరలించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న స్వచ్ఛ ఆటో కార్మికులు,సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇంటింటి నుంచి తడి,పొడి.చెత్తను వేర్వేరుగా సేకరించిన తర్వాతే స్వచ్ఛ ఆటోల్లో తరలించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ఏఈ అసిస్ తివారి,ఎస్ఎస్ శేఖర్,ఎస్ ఎఫ్ఏలు జయప్రకాష్,జాషువా,సురేష్,పారిశుధ్య సిబ్బంది,స్థానిక మహిళలు అరుణ,వెంకటమ్మ, యాదమ్మ,తదితరులు పాల్గొన్నారు.


రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి ని సన్మానిస్తున్న బీజేపీ గోల్కొండ గోషామహల్ జిల్లా ఇంచార్జ్ వై శ్రీధర్, బీజేపీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఎం కొమురయ్య తదితరులు

## రాజేంద్రనగర్ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక నిధులు తీసుకురావాలి


**బుద్వేల్, మే 13 (నమస్తే ఉదయం)**

రాజేంద్రనగర్, అత్తాపూర్, హైదర్ గూడ కాటేదాన్, మైలార్దే వుపల్లి డివిజన్ల అభివృద్ధికి ప్రత్యేక నిధులు తీసుకురావాలని బీజేపీ గోల్కొండ గోషామహల్ జిల్లా ఇంచార్జ్ వై. శ్రీధర్, బీజేపీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మోంద్ర కొమురయ్య రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి ని కలసి విజ్ఞప్తి చేశారు. కిద్వాయి కాటేజ్ సమీపంలో కిస్మత్ పూర్ బ్రిడ్జి ని ఆనుకుని ఉన్న శ్మశానవాటికను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. రాజేంద్రనగర్ శ్మశానవాటిక లో బోరు వేయించాలని, వీధి దీపాలు వెలిగేటట్లు చూడాలన్నారు. అత్తాపూర్, హైదర్ గూడ ప్రాంతాలలో ఉన్న క్రీడా మైదానాలను అభివృద్ధి చేయాలని, పార్కులను బాగు చేయాలన్నారు. రాజేం ద్రనగర్ నియోజకవర్గం పై మీకు పూర్తి అవగాహన ఉందని, ఈ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక కృషి చేయాలని జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. బుద్వేల్ లోని అత్తాపూర్ సర్కిల్ కార్యాలయంలో జోనల్ కార్యాలయాన్ని పునర్నిర్మాణం చేసి ప్రారంభోత్సవం చేసిన సందర్భంగా జోనల్ కమిషనర్ ను శాలువా తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అత్తాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు సులిగె వెంకటేశ్ లు ఉన్నారు.

## బుద్వేల్ లోని రాజేంద్రనగర్ జోనల్ కార్యాలయంలో పూజలు చేసిన జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి

**బుద్వేల్, మే 13 (నమస్తే ఉదయం)**

బుద్వేల్ లోని అత్తాపూర్ సర్కిల్ మొదటి అంతస్థులో పునర్నిర్మాణం చేసిన రాజేంద్రనగర్ జోనల్ కార్యాలయంలో బుధవారం జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి పూజలు చేశారు. ఇక మీదట బుద్వేల్ లోని కార్యాలయం నుంచి సేవలు అందించనున్నట్లు తెలిపారు. రాజేంద్రనగర్ జోన్ పరిధిలో పార్కులు, క్రీడా మైదానాల అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజలకు అహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. యువత కు క్రీడా మైదానాలను ఏర్పాటు



చేసి ప్రోత్సహించడం జరుగుతుం దన్నారు. అందుకోసం గ్రేటర్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. తాము పంపించిన ప్రతిపాదనలకు ఆమోదం రాగానే పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. నూతన కార్యాలయంలో పూజలు చేసిన జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి ని వివిధ సర్కిళ్ల డిప్యూటీ కమిషనర్లు, అధికారులు, సిబ్బంది కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# శ్రీ కురుమూర్తి స్వామి ఆలయ అభివృద్ధికి శ్రీకారం: ఎమ్మెల్యే జిఎంఆర్

## శ్రీ.శ్రీ.శ్రీ. కురుమూర్తి స్వామి దేవస్థాన నూతన పాలకమండలి అధ్యక్షులుగా బత్తుల బాలరాజు


ప్రమాణ స్వీకారం చేస్తున్న శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం నూతన పాలక మండలి..


శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం నూతన అధ్యక్షులు బాలరాజు ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

**దేవరకద్ర (చిన్నచింతకుంట), మే 13 (నమస్తే ఉదయం)**


శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం నూతన కమిటీని ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రకటించారు. నూతన పాలకమండలి అధ్యక్షులుగా భక్తుల బాలరాజు నియమితులయ్యారు. బుధవారం నూతన పాలకమండలి చేత ఆలయ అధికారులు ప్రమాణస్వీకారోత్సవం ప్రమాణస్వీకారం నిర్వహించారు. ఆలయ కమిటీ నూతనంగా ఎన్నికైన చైర్మన్ బత్తుల బాలరాజ్ , పాలకమండలి సభ్యులకు దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నిర్వహించిన ప్రమాణ స్వీకార సభలో దేవరకద్ర ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ... శ్రీ.శ్రీ.శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానాన్ని అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని, అందులో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి ని స్వయంగా కురుమూర్తి దేవస్థానానికి తీసుకురావడం జరిగిందని, ముఖ్యమంత్రి భక్తుల సౌకర్యార్థం ఎలివేటేడ్ కారిడార్ తో కూడిన ఘాట్ రోడ్ నిర్మాణానికి 110 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశారని, పనులు వేగంగా సాగుతున్నాయని, త్వరలో పనులు పూర్తయి బ్రిడ్జ్ ప్రజలకు అందుబాటులోకి వస్తుందని తెలియజేశారు. అంతేకాక దేవాలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి ( కాటేజెస్, కళ్యాణమండపం) అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి, ప్రభుత్వానికి పంపామని, అదేవిధంగా దేవాలయ అభివృద్ధి పనులకు సంబంధించి పలువురు దాతలను సంప్రదిస్తున్నామని అన్నారు. అదేవిధంగా స్నేహ కంపెనీ యజమాన్యంతో చర్చించి, వారితో ఆలయ మహా మండప నిర్మాణానికి శ్రీకారం చుట్టామని అన్నారు, పేదల తిరుపతి గా పేరుగాంచిన కురుమూర్తి స్వామి దేవస్థానాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు, కురుమూర్తి దేవస్థానాన్ని యాదగిరి గుట్టలా అభివృద్ధి చేసేందుకు శాయశక్తుల పనిచేస్తున్నామని అన్నారు. నూతన పాలక మండలి సభ్యులు భక్తులకు అందుబాటులో ఉండాలని కోరుతూ, ఈ సందర్భంగా నూతన పాలకమండలికి ఎమ్మెల్యే జియంఆర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే శ్రీ. రాజేష్ రెడ్డి మాట్లాడుతూ...కురుమూర్తి స్వామి చాలా మహిమ గల దేవుడని, అనుకున్న కోరికలు నెరవేరుతాయని, దేవుడి ఆశీస్సులతో ఇక్కడికి నాలుగు సార్లు రావడం జరిగిందని, నూతన పాలక మండలి ప్రమాణస్వీకారంలో పాల్గొనడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే స్వర్ణ సుధాకర్ రెడ్డి , టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి , మున్సిపల్ చైర్మన్ లు, వైస్ చైర్మన్ లు, కౌన్సిలర్లు, సర్పంచులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.



## శుభకార్యాలో పాల్గొన్న వనపర్తి జిల్లా సీనియర్ నాయకులు మూలమల్ల భీమిరెడ్డి

**కొత్త కోట, మే 13(నమస్తే ఉదయం)**

మండలంలోని చర్లపల్లి గ్రామము మండలం కొత్తకోట సూదిరెడ్డి నారాయణమ్మ, శ్రీనివాస్ రెడ్డి దంపతులు నిర్వహించిన గృహప్రవేశంలో మూలమల్ల భీమిరెడ్డి, బి రాములు, మాజీవైస్ ఎంపీపీ సంజీవరెడ్డి ,మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ అయ్యగారీ రవి కుమార్ రెడ్డి, ఎస్ రఘు వర్ధన్ రెడ్డి, బి సంపత్ కుమార్ రెడ్డి ,వెంకట్ చంద్రారెడ్డి లింగారెడ్డి, ఏం శివ శంకర్ ,యుగంధర్ రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరంకొత్తకోట మండల కేంద్రంలో మండల రేవతమ్మ శ్రీనివాసులు నిర్వహించిన గృహప్రవేశ పూజా కార్యక్రమంలో బి రాములు, మాజీ మండల వైస్ ఎంపీపీ బి సంపత్ కుమార్ రెడ్డి, శివ శంకర్ గోపాల్, కురుమూర్తి లు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.




లిఫ్ట్ చిక్కుకొని మృతి చెందిన చిన్నారి బిస్తు ఘోష్ ఫైల్ ఫోటో..

## లిఫ్ట్ గ్రిల్స్‌లో చిక్కుకొని ఐదేళ్ల చిన్నారి మృతి

### గచ్చిబౌలి పీజీ హాస్టల్‌లో విషాదం

**శేరిలింగంపల్లి : మే 13, (నమస్తే ఉదయం)**

గచ్చిబౌలి పరిధిలో గల గౌలిదొడ్డిలో మధ్యాహ్నం ఒక ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. అపార్ట్‌మెంట్ లిఫ్ట్ గ్రిల్స్‌లో చిక్కుకొని ఐదేళ్ల బాలిక అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయిన సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ సంఘటన సంబందించిన పోలీసులు తెలిపిన వివరాలు ఇలావున్నాయి. జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన బిస్తు ఘోష్ (5) అనే చిన్నారి తన తాతయ్య, అమ్మమ్మలతో కలిసి గౌలిదొడ్డిలోని 'మహి ఉమెన్ పీజీ' హాస్టల్‌లో నివసిస్తోంది. గత ఏడేళ్లుగా ఆమె తాతయ్య, అమ్మమ్మలు అక్కడే వంట మనుషులుగా పనిచేస్తున్నారు. మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో చిన్నారి బిస్తు ఘోష్ యధావిధిగా లిఫ్ట్ ఎక్కింది. లిఫ్ట్ పైకి వెళ్తున్న క్రమంలో చిన్నారి బట్టలు లిఫ్ట్ గ్రిల్స్‌లో ఇరుక్కుపోయినట్లు తెలుస్తోంది. లిఫ్ట్ కదులుతుండటంతో చిన్నారి తల వెనుక భాగం గ్రిల్స్‌కు బలంగా తగిలి తీవ్రంగా గాయపడింది. తల భాగం పూర్తిగా ఛిద్రమై, రక్తస్రావం కావడంతో బాలిక మూడవ అంతస్తు వద్ద లిఫ్ట్‌లోనే ప్రాణాలు విడిచింది. డైల్-100 ద్వారా సమాచారం అందుకున్న గచ్చిబౌలి పెట్రోలింగ్ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. లిఫ్ట్ మధ్యలో ఇరుక్కుపోయిన బాలిక మృతదేహాన్ని చూసి స్థానికులు కన్నీరు మున్నీరయ్యారు. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై విచారణ చేపట్టిన పోలీసులు, లిఫ్ట్ నిర్వహణలో లోపాలు ఉన్నాయా లేదా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. అల్లారుముద్దుగా పెరగాల్సిన చిన్నారి ఇలా లిఫ్ట్ ప్రమాదంలో బలవ్వడం ఆ కుటుంబంలో తీరని శోకాన్ని మిగిల్చింది.

# రోడ్డుపై నిలిపిన డీసీఎంను ఢీకొన్న బైక్: యువకుడి మృతి

**శేరిలింగంపల్లి : మే 13, (నమస్తే ఉదయం)**


నిబంధనలకు విరుద్ధంగా రోడ్డుపై నిలిపి ఉంచిన డీసీఎం వ్యాన్ ఒక యువకుడి ప్రాణాన్ని బలితీసుకుంది. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ విషాద ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గజులరామారం ఆదర్శనగర్ కాలనీకి చెందిన ఇమ్దాదుల్లా లస్కర్ (23) అనే యువకుడు పీర్లపల్లి గణేష్ వద్ద పని చేస్తున్నాడు. బుధవారం తన ద్విచక్ర వాహనం పై గచ్చిబౌలి క్రాస్ రోడ్ నుండి నానక్‌రామ్‌గూడ వైపు వెళ్తున్నాడు. ఈ క్రమంలో గచ్చిబౌలి సమీపంలో నో-పార్కింగ్ జోన్‌లో నిలిపి ఉంచిన ఓ డీసీఎం వాహనాన్ని వెనుక నుండి బలంగా ఢీకొన్నాడు.

**ముందస్తు హెచ్చరికలు లేకపోవడమే కారణం?**

ప్రమాద సమయంలో డీసీఎం డ్రైవర్ పార్కింగ్ లైట్లు గానీ, ఎలాంటి హెచ్చరిక సూచికలు గానీ ప్రదర్శించకుండా నిర్లక్ష్యంగా రోడ్డుపై వాహనాన్ని నిలిపి ఉంచినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. తీవ్రంగా గాయపడిన ఇమ్దాదుల్లాను వెంటనే గచ్చిబౌలిలోని స్టార్ హాస్పిటల్‌కు తరలించగా అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతుడి యజమాని గణేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేశారు. డీసీఎం డ్రైవర్ నిర్లక్ష్యంపై దర్యాప్తు చేపట్టినట్లు నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్టేషన్ హౌస్ ఆఫీసర్ వెంకన్న తెలిపారు.



మృతుడు ఇమ్దాదుల్లా లష్కర్

# విద్య వారోత్సవాల కార్యక్రమం విజయవంతం చేద్దాం



**గద్వాల జిల్లా ప్రతినిధి,మే13(నమస్తే ఉదయం)**

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విద్య వారోత్సవాల కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్ లు పాల్గొన్నారు . ఈ కార్యక్రమానికి హాజరైన కొండాపురం గ్రామ సర్పంచ్ ఎస్. పవన్ కుమార్ రెడ్డి అన్ని గ్రామాల సర్పంచ్‌లను ఉద్దేశించి మాట్లాడుతూ..."మన గ్రామాల అభివృద్ధికి విద్యే పునాది అని, ప్రతి విద్యార్థి చదువులో ముందుకు రావాలంటే మనం అందరం కలిసి కృషి చేయాలి అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం, విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించడం మన అందరి బాధ్యత అని అన్నారు. గ్రామ స్థాయిలో విద్యను ప్రోత్సహిస్తేనే మన భవిష్యత్ బలపడుతుంది" అని పేర్కొన్నారు. అలాగే బాల్య వివాహాల నిర్మూలన గురించి మాట్లాడుతూ..."చిన్న వయసులో పెళ్లిళ్లు చేయడం పిల్లల భవిష్యత్తును నాశనం చేస్తుంది. ప్రతి అమ్మాయి చదువు పూర్తి చేసి, తన లక్ష్యాలను సాధించే వరకు పెళ్లి చేయకూడదు. బాల్య వివాహాలను అరికట్టడం మన అందరి బాధ్యత. గ్రామాల్లో ఎక్కడైనా అలాంటి ఘటనలు జరిగితే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలి" అని గట్టిగా పిలుపునిచ్చారు. ప్రతి సర్పంచ్ తమ గ్రామాల్లో విద్యా అభివృద్ధితో పాటు బాల్య వివాహాల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.



అంగీకార పత్రము (PFMS 15TH FINANCE GRANT)

Mandal Name: K.T.DODDI GP Name: Irkiched Date: 26-03-2026 FY: 2025-26

| S.No | Name of the Work | MB No./ Vocher No & Date | MB Page No. | Net Amount | Vendor Name | Account No | IFSC CODE |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 1 | Diesel Payment for the G.P. Tractor (03-03-2024 to 01-08-2025) | | | 2,70,000 | K Nelakandam | 6711866162 | IDIB000V114 |
| 2 | | | | | | | |
| ① 3 | Swearing ceremony Grama Sabha Expenses [illegible] | | | 31,500 | 1,67,780 | | |
| ② 4 | Cleaning Village surroundings (i) Jcb (14 hours) - 16800 (ii) Dozer 6 hours → 6000 | | | 22,800 | | | |
| ③ 5 | New street lights | | | 58000 | Viswanath Reddy | 6792793026 | IDIB000V114 |
| ④ | Jan 26 celebrations in village tiffin + sweets + gifts for children | | | 26500 | | | |
| ⑤ 6 | 1 Sarpanch chair big | | | 11,990 | | | |
| | Table for Sarpanch | | | 16,990 | | | |

Total:- 4,37,780

పైన తెలిపిన పనులకు Payment చేయడానికి మాకు అనగ (సర్పంచ్ / ఉప సర్పంచ్) కు ఎటువంటి అభ్యంతరము లేదు. కావున డిజిటల్ కీలను ఉపయోగించి పేమెంట్ చేయగలరు.

ఉప సర్పంచ్ గ్రామ పంచాయతీ : ఉప-సర్పంచు గ్రామ పంచాయతీ ఇర్కిచేడు. కె.టి. దొడ్డి మండలము.

సర్పంచ్ గ్రామ పంచాయతీ : సర్పంచు గ్రామ పంచాయతీ ఇర్కిచేడు. కె.టి. దొడ్డి మండలము.

# సర్పంచ్ మారిన... కుర్చి మారలేదు

### గ్రామ పంచాయతీ నిధులు గోల్‌మాల్

### గ్రామ పంచాయతీ నిధుల నుంచి కొత్త కుర్చీ కొన్నట్లు ఖాకీ లెక్కలు

### ఒకే వ్యక్తి ఖాతాలో నిధులు మళ్లింపు

**గద్వాల జిల్లా ప్రతినిధి,మే13(నమస్తే ఉదయం)**

పంచాయతీల్లో ప్రజోపయోగం కోసం ఖర్చు చేశామంటూ నిధులు లెక్కచూపుతున్నా.. అవి పక్కదారి పట్టడం పరిపాటిగా మారింది. పదిహేనో ఆర్థిక సంఘం నిధులు వచ్చిన తర్వాత గ్రామ కార్యదర్శులు సంబంద లేని పనులకు ఖర్చులు చూపిస్తు బిల్లులు కాజేసినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇక్కడే అధికార దుర్వినియోగానికి పాల్పడినట్లు తెలుస్తోంది. వారు ఖర్చు చేసిన నిధులు ఏమాత్రం పొంతన లేకుండా పోయింది అని సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. తాజాగా కేటిదొడ్డి మండలం ఇర్కిచేడు గ్రామ పంచాయతీ నిధులు గోల్‌మాల్ అయ్యాయంటూ గ్రామస్తులు అరోపిస్తున్నారు. ఇర్కిచేడు గ్రామ పంచాయతీ సర్పంచ్ పాలకవర్గం అమాయకత్వాన్ని ఆసరగా చేసుకుని గ్రామ పంచాయతీ కార్యదర్శి పొంతనలేని ఖర్చు లెక్కలు చూపించడంతో పాటు ఒకే వ్యక్తి ఖాతాలోకి నిధులు మళ్లించడం పై స్థానిక నాయకులతోపాటు, గ్రామస్థులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

**కొత్త సర్పంచ్ మారిన కుర్చీ మారలే**

ఇర్కిచేడు గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ , పాలకవర్గం జనవరి 2026 బాధ్యతలు స్వీకరించింది. అయితే గతంలో ఉన్న సర్పంచ్ పదవీ కాలంలో ఉన్న సర్పంచ్ కుర్చీ, టేబుల్ అలాగే ఉంది. కానీ ఇటీవల మార్చి 2026 గ్రామ పంచాయతీ నిధుల ఖర్చులో సర్పంచ్ కుర్చీ, టేబుల్ కొన్నట్లు లెక్కలు చూపిస్తు నిధులు డ్రా చేసుకోవడంతో గ్రామపంచాయతీ నిధులు పక్కదారి పట్టినట్లు గ్రామ గ్రామస్తులు అనుమానిస్తున్నారు.

**పొంతన లేని లెక్కలు**

ఇర్కిచేడు గ్రామపంచాయతీలో 2025- 2026 ఆర్థిక సంవత్సర నిధుల నుంచి మార్చి 26వ తేదిన వివిధ పనుల కోసం నిధుల డ్రా కోసం అంగీకారం చేస్తూ సర్పంచ్ , ఉపసర్పంచ్ లు తీర్మానం చేశారు గ్రామ సభ నిర్వహించినందుకు గాను రూ.31,500. జనవరి 26న గణతంత్ర దినోత్సవ సందర్భంగా 26,500 ఖర్చు చేసినట్లు, సర్పంచ్ కొత్త కుర్చీ రూ.11,990, కొత్త టేబుల్ రూ.16,990 కొనుగోలు చేసినట్లు, వీధి లైట్ల కోసం 38,000 , పరిసరాల పరిశుభ్రత కోసం రూ.22,880 నిధులు డ్రా చేసుకోవడం ఏమిటని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అయితే డ్రా చేసిన నిధులు ఒకే వ్యక్తి ఖాతాకు మారడంపై గ్రామస్తులు అరా తీశారు.

**ఒకే వ్యక్తి ఖాతాల్లోకి...**

గ్రామంలో ఏపని చేసినా దానికి సంబంధించిన బిల్లు మొత్తం సామగ్రి కొనుగోలు చేసిన దుకాణం పేరిట సంబంధిత యజమానుల ఖాతాలో పంచాయతీ ఖాతా నుంచి విడుదల చేయాలి. కానీ ఇక్కడ అవేమీ పట్టించుకోకుండా ఆ గ్రామానికి చెందిన కార్యదర్శి నిధులు దారి మళ్లించారు. ఒకే వ్యక్తి ఖాతాల్లోకి మళ్లించి నిధులు డ్రా చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇది ఇలా ఉండగా ఇర్కిచేడు గ్రామ పంచాయతీ కార్యదర్శి గతంలో కూడా పంచాయతీ నిధులు గోల్ మాల్ చేసినట్లు, సంబందం లేని వివిధ పనుల పై డబ్బులు బందువులు, సమీప సన్నిహితుల ఖాతాలోకి ట్రాన్స్ఫర్ చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాజకీయ పలుకుబడితో ఇదంతా చేస్తున్నట్లు మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

# బదిలీల 'బ్రేక్'.. స్టేషన్లు 'షేక్'!

### ఎస్సైలు రారు.. ఒత్తిడి తగ్గదు!

### కాగితాలకే పరిమితమైన బదిలీలు!

### సైబరాబాద్‌లో ఎస్సైల కరువు!

**శేరిలింగంపల్లి : మే 13,(నమస్తే ఉదయం)**



హైదరాబాద్, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ల మధ్య జరిగిన ఎస్సైల బదిలీలు ఇప్పుడు క్షేత్రస్థాయిలో తీవ్ర గందరగోళానికి దారితీస్తున్నాయి. సైబరాబాద్ నుండి 32 మంది ఎస్సైలు హైదరాబాద్ కమిషనరేట్‌కు బదిలీ అయి అక్కడ రిపోర్ట్ చేసి వారం రోజులు గడుస్తున్నా దానికి సమానంగా హైదరాబాద్ నుండి సైబరాబాద్‌కు రావాల్సిన 32 మంది ఎస్సైలను ఇంకా రిలీవ్ చేయకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఈ జాప్యం వల్ల సైబరాబాద్‌లోని కీలక పోలీస్ స్టేషన్లలో పనిభారం పెరిగి, శాంతిభద్రతల పర్యవేక్షణపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఖాలీగా స్టేషన్లు పెండింగ్‌లో ఫైళ్లతో పాటు డైలీ వచ్చే పిర్యాదు దర్యాప్తు ఎస్ఐలు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.

సైబరాబాద్ పరిధిలోని అత్యంత రద్దీగా ఉండే వంటి స్టేషన్లలో కేవలం ఇద్దరు ముగ్గురు ఎస్సైలు ఉండగా, వారిద్దరినీ బదిలీ చేసి వారం రోజులు దాటింది. కొత్తవారు రాకపోవడంతో ర్యాంకర్ ఎస్సైతో నెట్టుకొస్తున్న పరిస్థితి నెలకొంది. మాదాపూర్, గచ్చిబౌలి, నార్సింగి, కూకట్‌పల్లి, బాచుపల్లి వంటి కీలక ప్రాంతాల్లో పని భారం రెట్టింపు కావడంతో ఉన్న సిబ్బంది ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. గత వారం రోజులుగా స్టేషన్లలో ఫిర్యాదులు స్వీకరించే వారు, కేసులను విచారించే అధికారులు సరిపడా లేకపోవడంతో బాధితుల నుండి అందుతున్న అర్జీలు కుప్పలు తెప్పలుగా పేరుకుపోతున్నాయి. వారం క్రితం ఉత్తర్వులు వెలువడినా, బదిలీ అయిన వారిని పంపకపోవడం వెనుక ఉన్న కారణాలు ఎవరికీ అంతుచిక్కడం లేదు. ఇప్పటికైనా జంట కమిషనర్లు స్పందించి, బదిలీ అయిన ఎస్సైలను వెంటనే విధుల్లో చేర్చుకునేలా చర్యలు తీసుకోవాలని క్షేత్రస్థాయి సిబ్బంది కోరుతున్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733